# చెంచమ్మ

"ఏందమ్మోయ్! తలుపు తియ్యమ్మోయ్, తాళాలు వేసిన్రు, తాళాలు తియ్యమ్మోయ్" అని గట్టిగా ఓ అరుపు అరిచింది 'చెంచి' మా పనిమనిషి.

"గేటు తియ్యండర్రా, అప్పటికైనా ఆ అరుపులు తగ్గిస్తుంది" అంది మా అమ్మ.

తాళాలు పుచ్చుకు బయల్దేరాడు మా తమ్ముడు పెద్ద పెద్ద అంగలేస్తూ. గబగబా చీపురు పుచ్చుకొని అరుగుమీదకు వచ్చింది చెంచి. పడుకున్నవాళ్లు పడుకొని ఉండగా, లేచినవాళ్ళ మంచాలు అలాగే ఉండగా చిమ్మేసింది ఆ చివరనించి ఈ చివరకు

"అంట్లెయ్యమ్మోయ్, ఆ! అంట్లు తోమెత్తా" అని ఓ కేక వేసింది మా అమ్మకు వినిపించేటట్లు

"అంట్లూ వేసారు, గంట్లూ వేశారు, నీళ్ళతోడు ముందర నీళ్లు తోడమంటే ఓ పరుగుచ్చుకుంటావు వీధిలోకి" అంది మా అమ్మ దాని అరుపుకు రెండురెట్లు పెంచి

నిజమే దాన్ని నీళ్ళుతోడమంటే ఎన్నో సాకులు చెప్పి తప్పించుకుందామనుకుంటుంది

"నీళ్ళు లోతుకుపోయాయమ్మా"

"ఆ యానాదాల్లు మూళ్ళా, నాలుగులూ పుచ్చుకొంటూంటే నాకేవమ్మా ఆ! ఇంకోటత్తేగాని ఒప్పుగోను. ఆ! లేకపోతే సరిపుచ్చుకొంటా నమ్మోయ్" అంటుంది వేళ్ళు చూపిస్తూ.

ఇన్నిసాకులు చెప్పినా జబ్బు పుచ్చుకుంటోంది కాబట్టి చివర నీళ్లులోడి గబగబా పరుగెట్టుతుంది

"దానికి మూడూ రూపాయిలిస్తున్న అది అలాగే అంటుంది, పనిచెయ్యమంటే మాత్రము పరుగెట్టుతుంది" అంటూంది మా అమ్మ విసుగ్గా.

**ఎమ్. వి. సుబ్బారావు**

దాన్నిదివరకు మా అమ్మ మాన్పించిన దందుకే దానికి కాస్త పిచ్చి చెప్పినపని చెయ్యదు దానికి తోచినదేదో చేస్తుంది అందుకని ఇదివరకు మా అమ్మ దాన్ని ఎలాగో తప్పించి క్రొత్తగా ప్రక్కన చేరిన 'విశాలాక్షమ్మ' గారి పనిమనిషి 'రవణ' ను పెట్టుకుంది మళ్ళీ ఆ రవణ 'తల్లికి జబ్బు" అను పేరుతో కోతలకు పారిపోయింది మళ్ళీ ఆ చెంచి కాళ్లే పట్టుకొని దాన్నే పనిమనిషిగా పెట్టుకుంది మా అమ్మ

కాని దానిలో మంచి గుణమేమిటంటే, అందులో మా నాన్నగారు బాగా దాన్ని మెచ్చుకొనేదెందుకంటే "ఎప్పుడూ మానెయ్యదని, వానవచ్చినా, వరద వచ్చినా మానెయ్యదని"

చిన్నవాళ్ళదగ్గరనుంచి పెద్దవాళ్ళవరకు ఇలాంటిదాని మంచి గుణాలు, రోజూ దాన్నిగురించి జరిగే విషయాలు, విశేషాలు అన్నీ రాత్రి ఎనిమిదిగంటలకు మానాన్నగారు ఎన్నో వళ్లతరబడిగా అలవాటు పడిన "షికారు" నుంచి వచ్చిన తర్వాత చెప్తారు, సాగదీస్తూ, సమాసాలు పెద్దవిచేస్తూ.

"నాన్నగారండీ! గుడ్డిదానికి అన్నం పెట్టేనమ్మా చెంచి నీళ్ళు తోడి ఇచ్చిందట"..... అని తెలిసీ తెలియని వాక్యాలతో వచ్చీరాని మాటలతో మా బుల్లి చెల్లెలు





ఒకే కంచంలో. ...

ఫొటో: ఎస్. కె, విఠల్—మద్రాసు.

# ★ చెంచమ్మ ★

"వసు" చెపుతూంటే మా నాన్న గారు విసుగులేకుండా వింటూంటే మా అమ్మ వచ్చి అసలు విషయం ఏకరువు పెట్టుంది

"గుడ్డిది దానికి అన్నం పెట్టే అది దానికి మంచినీళ్లు తోడిచ్చి ఏదో ఇలాంటి సహాయాలు చేస్తూం టుంది" అని మాఅమ్మ చెప్పేసి లోపలికి వెళ్తుంది తన పని చూసు కోడానికి.

ఇంక మా పెద్ద చెల్లెళ్లు మొద లెడుతారు ఆ రోజు దాన్నిగురించి జరిగిన విషయాలు, విశేషాలు.

"ఏమ్మా! అలా కూచుంటాను ఏదేనా పని చెయ్యకూడదూ" అని అంటుంది మమ్మల్ని అని ఒక చెల్లెలు,

"ఏమ్మోయ్! మీ చిన్న బ్బాయి చెప్పినపని చేస్తాడమ్మా, మీ పెద్ద బ్బాయి చెయ్యడమ్మోయ్ అందండి అమ్మతోటి" అంటుంది మా రెండవ చెల్లెలు

ఇవన్నీ విని మా నాన్నగారు "చూశారా దానికి ఉన్న మంచి గుణాలు మనకు లేవు" అంటూంటే మా అమ్మ "ఔను నిజమేలెండి" అని దాన్ని మెచ్చుకొని 'కాని' అనే మాటతో దాని కిచ్చి పని ఒకటి నెమరువేస్తుంది.

"కారాలు కొట్టవే చీర కొని స్తాను అంటే సగం ఇది కొట్టి సగం అది కొట్టి మధ్యలో వదిలి పెట్టేసి "చీర కొనియ్యమ్మా" అంటుంది ఇంక దానికి పిచ్చివుందని వేరే చెప్పాలా."

ఇలా ఉంటుంది దానివని.

అంట్లు తోమేసి చెంబులు తో మేసి మధ్యలో చింతపండుకోసం "రవణ" (మా చెల్లెలు)తో కాస్త దెబ్బలాడి, నీళ్లు తోడేసి చీడీల మీద పడేసి "ముంతెత్తు కొత్తా నమ్మోయ్" అని తన గుడిసెకి పోయి ముంత తెచ్చుకొని మా అమ్మచేత అన్నం పెట్టించుకొని "తలుపెయ్యమ్మోయ్ తలుపెయ్, రోజులేం బాగా లేవు ఆ!" అని నీతులు బోధిస్తూ పరుగెట్టుతుంది తన పూరిగుడిసెలోకి. ★

